# క్రైమ్ కౌంటర్

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం    తెలుగు పత్రిక

సంపుటి :02    సంచిక :58  ఆదివారం   23-11-2025    పేజీలు:4    వెల :2/-

Website:- https://www.crimecounter.in/



క్రైమ్ కౌంటర్ News
ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

**రిపోర్టర్లు కావలెను**

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

Contact No: 98497 07349


## మావోయిస్టులపై రూ.1.41కోట్ల రివార్డు..




తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతల దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట ఏకంగా 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు ఆజాద్, రమేశ్, సోమ్‌దా ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపుకు స్పందించి, జనజీవనంలో కలిసేందుకు ముందుకొచ్చిన ఈ 37 మందిపై మొత్తం రూ.1.41 కోట్ల రివార్డు ఉంది. ఈ మొత్తాన్ని వారికే అందజేస్తామని డీజీపీ తెలిపారు. అంతేకాకుండా.. తెలంగాణకు చెందిన వారికి పునరావాస ప్యాకేజీ అందిస్తామని హామీ ఇచ్చారు. అజ్ఞాతంలో ఉన్న మిగిలిన మావోయిస్టులు కూడా లొంగిపోవాలని ఆయన సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ దిశగా ఒక చారిత్రక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో ఏకంగా 37 మంది మావోయిస్టులు లొంగిపోయారు. సాయుధ పోరాట మార్గాన్ని వీడి, జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకొచ్చారు. లొంగిపోయిన ఈ మావోయిస్టులు తమ వద్ద ఉన్న ఆయుధాలను కూడా పోలీసులకు అప్పగించారు. లొంగిపోయిన వారిలో ముగ్గురు కీలకమైన రాష్ట్ర కమిటీ సభ్యులు ఉండటం ఈ లొంగుబాటులో అత్యంత ముఖ్యమైన అంశం. కొయ్యల సాంబయ్య అలియాస్ ఆజాద్, నారాయణ అలియాస్ రమేశ్, సోమ్‌దా అలియాస్ ఎర్ర, వీరితో పాటు.. ముగ్గురు డివిజనల్ కమిటీ సభ్యులు, తొమ్మిది మంది ప్రాంతీయ కమిటీ సభ్యులు, 22 మంది దళ సభ్యులు కూడా లొంగిపోయిన వారిలో ఉన్నారు. ఈ 37 మందిలో.. ముగ్గురు మినహా మిగిలిన 34 మంది ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందినవారని డీజీపీ వెల్లడించారు. పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా గత అక్టోబర్ 21న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులకు జనజీవనంలో కలిసిపోవాలని ఇచ్చిన పిలుపుమేరకే వీరంతా ప్రభావితమై లొంగిపోయారని డీజీపీ శివధర్ రెడ్డి వివరించారు. ఈ లొంగుబాటుకు ప్రభుత్వం తరపున తక్షణ సాయం కింద ఒక్కొక్కరికి రూ.25 వేలు అందజేశారు. వీరిపై ప్రకటించిన మొత్తం రివార్డు విలువ భారీగా ఉంది. ఒక్క ఆజాద్‌పై రూ.20 లక్షలు, అప్పాస్ నారాయణపై రూ.20 లక్షలు చొప్పున రివార్డు ప్రకటించబడింది. లొంగిపోయిన మావోయిస్టులందరిపైనా కలిపి మొత్తం రూ.1.41 కోట్ల రివార్డు ఉంది. ఆ మొత్తాన్ని పూర్తిస్థాయిలో వారికే అందజేస్తామని డీజీపీ స్పష్టం చేశారు. తెలంగాణకు చెందిన మావోయిస్టులకు ప్రభుత్వం ఇచ్చే పునరావాస ప్యాకేజీ పూర్తిగా అందుతుందని భరోసా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన మరో 59 మంది మావోయిస్టులు ఇంకా అజ్ఞాతంలోనే ఉన్నారని డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. వీరిలో ఐదుగురు కీలకమైన కేంద్ర కమిటీ సభ్యులు ఉన్నారు. ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, తిప్పిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, పాక హనుమంతు అలియాస్ గణేశ్, బడె చొక్కారావు అలియాస్ దామోదర్. వీరితో పాటు రాష్ట్ర కమిటీలో కూడా 10 మంది ఉన్నారని డీజీపీ వివరించారు. శాంతియుత సమాజాన్ని నిర్మించే లక్ష్యంతో.. మిగిలిన మావోయిస్టులు కూడా హింసా మార్గాన్ని విడిచిపెట్టి, వీలైనంత త్వరగా లొంగిపోవాలని ఆయన సూచించారు. లొంగిపోయిన వారికి జీవితాన్ని పునర్నిర్మించుకునేందుకు ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందుతాయని.. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీజీపీ ఉద్బోధించారు. ఈ భారీ లొంగుబాటు రాష్ట్రంలో మావోయిస్టు కార్యకలాపాలను పూర్తిగా నిలువరించడానికి ఒక బలమైన సంకేతంగా చెప్పుకోవచ్చు.

## ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో ఘనంగా వనభోజన కార్యక్రమం.




క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నవంబర్ 22 ( గురునాథం జిల్లా బ్యూరో) :- సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ పట్టణ కేంద్రం లో జోనల్ ఇంచార్జ్ స్నేహలత ఆధ్వర్యంలో ఎస్సార్ ప్రైమ్ స్కూల్లో ఘనంగా వనభోజన కార్యక్రమం నిర్వహించారు. స్నేహలత మాట్లాడుతూ విద్యార్థులకు విద్య తో పాటు అన్ని రంగాలలో ముందుండేటట్లు ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదే అని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించటం వలన విద్యార్థులలో స్నేహభావంతో పాటు ఐకమత్యభావం కలుగుతుంది అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు శారీరక, మనోవికాసానికి తోడ్పడతాయన్నారు. ప్రిన్సిపల్ పుల్లయ్య మాట్లాడుతూ ఆటపాటలు నిర్వహించటం వల్ల విద్యార్థుల తెలివితేటలు, నాయకత్వ లక్షణాలు, క్రీడస్ఫూర్తి పెరుగుతాయి అని అన్నారు. మా విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాలలో ముందుండేటట్లు ప్రోత్సహించడం మా బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఆయిల్ ఫామ్ సాగు ఎంతో మేలు.

**పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు.**



క్రైమ్ కౌంటర్ న్యూస్ కోదాడ, నవంబర్ 22 ( గురునాథం జిల్లా బ్యూరో ):- సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం ఎర్రవరం గ్రామం లో ఆయిల్ ఫామ్ సాగు అవగాహన సదస్సు ఎర్రవరం పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ, రైతులకు ఆయిల్ ఫామ్ సాగు ఎంతో మేలు అని యర్రవరం పిఎసిఎస్ చైర్మన్ నలజాల శ్రీనివాసరావు, అసిస్టెంట్ రిజిస్టర్ ఇందిరా, పతాంజలి డివిజనల్ అధికారి వెంకట్ అన్నారు. శనివారం మండల పరిధిలోని యర్రవరం పిఎస్ఈఎస్ కార్యాలయంలో రైతులకు ఆయిల్ ఫామ్ సాగు పై ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. పంట సాగులో పాటించవలసిన నీటి యాజమాన్యం,ఎరువుల యాజమాన్యం మూడు సంవత్సరాలు దాటినా కాపుకి వదిలిన ఆయిలపామ్ తోటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు క్రొత్తగా వేయదలచిన రైతులకు ప్రభుత్వం అందించే రాయితీ గురించి వివరించారు.ఆయిలపామ్ పంటకు ప్రభుత్వం డ్రిప్, మొక్కలకు,నాలుగు సంవత్సరాల వరకు అందిస్తున్న సహకారాన్ని,ఆయిల్ పామ్ వల్ల కలిగే లాభలను దృష్టిలో ఉంచుకొని ఆసక్తి ఉన్న రైతులు ఆయిలపామ్ పంట వేసుకోవాల్సిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు నలజాల రామయ్య, నలజాల గోవర్ధన్, రావుల వెంకటేశ్వర్లు, మండాది శ్రీను, అన్వేష్ కుమార్, సీఈవో మౌలాలి, ఎస్ మీరా, రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలకు పాల్పడుతున్న ఏడుగురు నిందితులను అరెస్ట్...

**మహబూబ్ నగర్ జిల్లా పోలీసులు...**

**జిల్లా ఎస్పీ జానకి**

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి మహబూబ్ నగర్ జిల్లా: - శనివారం మహబూబ్నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నందు జిల్లా ఎస్పీ డి. జానకి పత్రికా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు.మహబూబ్నగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వాకిటి వంశీకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్ 389/2025 యుఎస్ 318 4 388 బి ఎన్ ఎస్ %డ% 66 డి ఐటి యాక్ట్ -2000 ప్రకారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టడంతో సైబర్ మోసాలకు పాల్పడుతున్న ఏడుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు.అరెస్టు అయిన నిందితులు.

1.జర్పుల సురేందర్ తండ్రి శంకర్ నాయక్ 2.కాట్రావత్ హనుమంతు . అంజి తండ్రి బాబు 3.వడ్త్యా రాజు . రాజు తండ్రి మతారియ 4.వత్య భాస్కర్ తండ్రి తర్యానాయక్ 5.కాట్రావత్ నరేష్ తండ్రి ధన్సింగ్ 6.రాత్లావత్ సంతోష్ తండ్రి లాలియా నాయక్ 7.రాత్లావత్ సోమల తండ్రి చందర్

వీరంతా తువ్వగడ్డ తండా, జై నల్లిపూర్ గ్రామానికి చెందినవారు. సాధారణంగా ఆటో డ్రైవింగ్, టైల్స్ వర్క్, మేషన్, ప్లంబర్ పనులు చేసుకుంటూ జీవనం సాగించే వీరందరూ ఒకే కులానికి చెందినవారని ఎస్పీ తెలిపారు.సాంకేతిక విశ్లేషణ ద్వారా నిందితుల అరెస్టు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ షికాగోయల్, ఐపిఎస్ ఆదేశాల మేరకు, టి జి సి ఎస్ బి డిస్టిక్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ డి డి ఫోర్ సి మహబూబ్నగర్ %డ% వనపర్తి టీముల సహకారంతో సాంకేతిక ఆధారాలను సమగ్రంగా విశ్లేషన తరువాత. ఈరోజు ఉదయం నిందితుల లొకేషన్‌ను ట్రాక్ చేసి వారిని అరెస్టు చేసి, విచారణ అనంతరం జుడిషియల్ రిమాండ్కు పంపబడును.నేరము వివరములు. ఫిర్యాదుదారుడు ఫేస్బుక్‌లో 'ధన ఫైనాన్స్' పేరుతో కనిపించిన ప్రకటనను నమ్మి, తన పాన్ కార్డు, ఆధార్ కార్డు అప్లోడ్ చేయగా, నిందితులు వాటిని డౌన్‌లోడ్ చేసి నకిలీ ఫెక్ లోన్ మంజూరు లెటర్ రూపొందించి పంపారు. అనంతరం "లోన్ మంజూరైంది" అంటూ ఫిర్యాదుదారునికి హన్మంతు ఆంజీ మరియు మిగతా నిందితులు కాల్ చేసి ప్రాసెసింగ్ ఫీజు, ఇన్సూరెన్స్, జీఎస్టీ టి డి ఎస్ మొదటి ఇఎంఐ పేర్లతో మొత్తం ₹75,655/- తీసుకున్నారు. తరువాత ఫోన్ స్విచ్ ఆఫ్ చేయడంతో ఎటువంటి స్పందన లేనందున టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగినది, పిర్యాదు ఆధారంగా సైబర్ క్రైం కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించబడింది.




సైబర్ మోసాల పద్ధతి బయటపడింది: దర్యాప్తులో భాగంగా నిందితులు సురేందర్, హనుమంతు అక్రమంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో మొదట కలకత్తాలో సైబర్ నేర గ్యాంగ్‌ల వద్ద శిక్షణ పొంది, తరువాత తమ తండాకు చెందిన ఇతర యువకులకు కూడా కాల్ సెంటర్ టెక్నిక్స్ అక్రమ డబ్బు వసూళ్ల పద్ధతులు చిన్న మొబైల్ పరికరాల ద్వారా లొకేషన్ దాచే విధానాలు బోధించినట్లు తేలింది.రికవరీ చేసిన వస్తువులు. 1 ల్యాప్‌టాప్, 2 ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్లు, 5 చిన్న కీప్యాడ్ ఫోన్లు, 7 వ్యక్తిగత మొబైల్ ఫోన్లు, 1 ఆటో, 1 బైక్, 1,50,000/- నగదు.ఈ కేసు దర్యాప్తులో ఎన్.బి. రత్నం, అదనపు ఎస్పీ మహబూబ్నగర్. యిజాజుద్దీన్సూ, ఇన్స్పెక్టర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్,గాంధీ నాయక్, ఇన్స్పెక్టర్ మహబూబ్నగర్ రూరల్ సి.ఐ, రత్నం, సిసి ఎస్ ఇన్స్పెక్టర్, విజయ్, ఎస్సై మహబూబ్నగర్ రూరల్ పోలీస్ స్టేషన్, చంద్రమోహన్, ఎస్సై మహబూబ్నగర్ రూరల్ పోలీస్ స్టేషన్, రవి ప్రకాష్, ఎస్సై వనపర్తి సైబర్ సెక్యూరిటీ బ్యూరో శ్రావణ్ కుమార్, ఎస్సై సైబర్ సెక్యూరిటీ బ్యూరో మహబూబ్నగర్, మహేష్, సాయి, మహేంద్ర రూరల్ పిసి , రూరల్ పిఎస్ పవన్ కుమార్, పి సి సి సి ఎస్ రూరల్ పిఎస్ మరియు డి ఫోర్ సి సిబ్బందిసంకల్పబద్ధంగా పనిచేశారు. వీరందరినీ జిల్లా ఎస్పీ అభినందించారు.

# నూతన ఎస్పీగా





నాగర్ కర్నూల్ జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఐపీఎస్... నూతన ఎస్పీకి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికిన అడిషనల్ ఎస్పి ఎన్ వెంకటేశ్వర్లు..

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా:- రాష్ట్రవ్యాప్తంగా ఇటీవల జరిగిన ఐపీఎస్ బదిలీలలో భాగంగా నాగర్ కర్నూల్ జిల్లా కి నూతన ఎస్పీగా 2015 బ్యాచ్ కీ చెందిన డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ను కేటాయించారు , నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీగా ఉన్న గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ కి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గా ట్రాన్స్ఫర్ కావడం జరిగింది, గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ జిల్లా ఎస్పీగా రెండు సంవత్సరాలకు పైగా విధులు నిర్వహించారు, బదిలీపై నాగర్ కర్నూల్ జిల్లాకి వస్తున్న డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ హైదరాబాద్ సిఐడిలో పనిచేస్తున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఐపీఎస్, బదిలీపై వచ్చిన సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఐపీఎస్ కి బాధ్యతలు అప్పగించారు,ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉన్న పోలీస్ ఆఫీసర్స్ అందరూ డీఎస్పీలు సిఐలు, ఆర్ ఐ యు లు ఆర్ఎస్ఐలు,ఎస్ఐలతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొనడం జరిగిందిహో

# "సురక్ష కవచ్" సేఫ్టీ క్లబ్‌ల ప్రారంభం....





సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లోని శేరిలింగంపల్లిలోని 30పైగాఎస్ ఎస్ సి పాఠశాలల్లో "సురక్ష కవచ్" సేఫ్టీ క్లబ్‌ల ప్రారంభం....

క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి హైదరాబాద్, తెలంగాణ:- పాఠశాల విద్యార్థులలో పిల్లల భద్రత మరియు బాధ్యతాయుతమైన పౌరసత్వాన్ని బలోపేతం చేసే దిశగా ఒక ముఖ్యమైన అడుగులో, సైబరాబాద్ పోలీసులు, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ మరియు సంకల్ప్ (2007 నుండి నమోదు చేయబడిన లాభాపేక్షలేని సంస్థ) సహకారంతో, ఈరోజు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లోని శేరిలింగంపల్లి స్కూల్స్ అసోసియేషన్ పరిధిలోని 30 కి పైగా ఎస్ ఎస్ సి పాఠశాలల్లో "సురక్ష కవచ్" సేఫ్టీ క్లబ్‌లను ప్రారంభించారు.సైబరాబాద్ జాయింట్ పోలీస్ కమిషనర్ డాక్టర్ గజరావు భూపాల్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు, ఆయన ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు మరియు పాఠశాల నాయకులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులను విద్యా సంస్థలలో భద్రత, అవగాహన మరియు భాగస్వామ్య బాధ్యత సంస్కృతిని నిర్మించడం యొక్క ప్రాముఖ్యతపై ప్రసంగించారు.ఎస్సీ ఎస్సీ సెక్రటరీ జనరల్ రమేష్ కాజా, ఎస్సీ ఎస్సీ చైల్డ్ అండ్ యూత్ ఫోరమ్ నాయకత్వ బృందంతో పాటు పాల్గొన్నారు.డాక్టర్ వనితా దాట్ల.చేతన కాసం. విష్ణుప్రియ సక్సేన.వైశాలి సాగర్. రష్మి శ్రీవాస్తవ.సురక్ష కవచ్ సేఫ్టీ క్లబ్‌లు పాఠశాలల్లో నిర్మాణాత్మక, విద్యార్థుల నేతృత్వంలోని మరియు ఉపాధ్యాయుల మార్గదర్శక వేదికలుగా రూపొందించబడ్డాయి, శారీరక భద్రత మరియు దుర్వినియోగ నివారణ

- సైబర్ భద్రత మరియు బాధ్యతాయుతమైన డిజిటల్ ప్రవర్తన
- మానసిక ఆరోగ్యం మరియు భావోద్వేగ శ్రేయస్సు
- మాదకద్రవ్య దుర్వినియోగ నివారణ
- రోడ్డు భద్రత మరియు పౌర జ్ఞానం.

ఈ క్లబ్‌ల ద్వారా, విద్యార్థులు కార్యకలాపాలు, వర్క్‌షాప్‌లు, పోటీలు మరియు కమ్యూనిటీ ఔట్రీచ్ కార్యక్రమాల క్యాలెండర్‌లో పాల్గొంటారు, వీటిని ఎస్సీ ఎస్సీ మరియు భాగస్వాములు అభివృద్ధి చేసిన సురక్ష కవచ్ స్కూల్ సేఫ్టీ హ్యాండ్‌బుక్ మద్దతు ఇస్తుంది.ఈ సందర్భంగా డాక్టర్ గజరావు భూపాల్ మాట్లాడుతూ, పాఠశాల భద్రత పోలీసుల బాధ్యత మాత్రమే కాదని హైలైట్ చేశారు మరియు చట్ట అమలు సంస్థలు, పాఠశాలలు, తల్లిదండ్రులు, పౌర సమాజం మరియు పరిశ్రమల మధ్య లోతైన సహకారం కోసం పిలుపునిచ్చారు. సైబరాబాద్ మరియు దాని ఆవల ఉన్న మరిన్ని పాఠశాలల్లో ప్రతిరూపం చేయగల స్కేలబుల్ మోడల్‌ను రూపొందించినందుకు ఎస్సీ ఎస్సీ మరియు సంకల్ప్‌లను ఆయన అభినందించారు.సైబరాబాద్‌ను పిల్లలు మరియు యువతకు సురక్షితమైన పర్యావరణ వ్యవస్థలలో ఒకటిగా మార్చాలనే ఎస్సీ ఎస్సీ యొక్క విస్తృత లక్ష్యంలో సురక్ష కవచ్ చొరవ ఒక భాగమని ఎస్సి, ఎస్సీ సెక్రటరీ జనరల్ శ్రీ రమేష్ కాజా నొక్కిచెప్పారు. సెరిలింగంపల్లి స్కూల్స్ అసోసియేషన్ మరియు సంకల్ప్ వారి చురుకైన పాత్రకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు మరియు కొత్తగా ఏర్పడిన భద్రతా క్లబ్‌లకు నిరంతర మార్గదర్శకత్వం, కంటెంట్ మరియు నిపుణుల మద్దతును అందించడానికి ఎస్సీ ఎస్సీ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించారు.సురక్ష కవచ్ సేఫ్టీ క్లబ్‌లు ప్రతీకాత్మకంగా ఉండకుండా, విద్యార్థులు ప్రేక్షకుల నుండి ఉన్నత వర్గాలకు మారడం నేర్చుకునే క్రియాశీల వేదికలుగా మారేలా చూసుకోవడానికి సంకల్ప్ ప్రతినిధులు పాఠశాలలతో కలిసి పనిచేయడానికి తమ నిబద్ధతను వ్యక్తం చేశారు - సమస్యలను నివేదించడం, సహచరులకు మద్దతు ఇవ్వడం మరియు ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ రెండింటిలోనూ బాధ్యతాయుతమైన ప్రవర్తనను అభ్యసించడం.30 కి పైగా ఎస్ ఎస్ సి పాఠశాలల్లో ప్రారంభించడంతో, సైబరాబాద్ పోలీసులు,ఎస్సీ ఎస్సీ మరియు సంకల్ప్ శేరిలింగంపల్లిలో "సురక్షిత పాఠశాలల" నమూనా క్లస్టర్‌ను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి, రాబోయే నెలల్లో సైబరాబాద్ అంతటా మరిన్ని పాఠశాలలకు సురక్ష కవచ్ సేఫ్టీ క్లబ్‌లను విస్తరించాలని ప్రణాళికలు వేస్తున్నాయి.

# నా కెరీర్‌లో గర్వపడే సినిమా 'ఆంధ్ర కింగ్ తాలూకా'



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని నటిస్తున్న 'ఆంధ్ర కింగ్ తాలూకా' సినిమాపై భారీ అంచనాలున్నాయి. కన్నడ రియల్ స్టార్ ఉపేంద్ర, భాగ్యశ్రీ బోర్సే నటిస్తున్న ఈ చిత్రం నవంబర్ 27న విడుదల కానుంది. వైజాగ్ లో జరిగిన మ్యూజిక్ కాన్సర్ట్ లో రామ్ మాట్లాడుతూ, ఈ సినిమా తన కెరీర్ లో ఒక మైలురాయి అని, దర్శకుడు మహేష్ బాబు.పి, సంగీత దర్శకులు వివేక్ %డ% మెర్విన్, ఇతర టీమ్ సభ్యుల కృషిని కొనియాడారు. ఎనర్జిటిక్ హీరో రామ్ పోతినేని నటిస్తున్న లేటెస్ట్ మూవీ ' ఆంధ్ర కింగ్ తాలూకా '. మహేష్ బాబు.పి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోంది. కన్నడ రియల్ స్టార్ ఉపేంద్ర ఆన్-స్క్రీన్ హీరో పాత్రను పోషిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన టీజర్, ట్రైలర్ ఆకట్టుకున్నాయి. వివేక్ %డ% మెర్విన్ స్వరపరిచిన పాటలకు మంచి రెస్పాన్స్ వస్తుందని. నవంబర్ 27న ఈ చిత్రం గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ వైజాగ్ లో మ్యూజిక్ కాన్సర్ట్ నిర్వహించారు. ఇందులో రామ్ లైవ్ స్టేజ్ పెర్ఫార్మెన్స్ తో అలరించారు. రామ్ పోతినేని మాట్లాడుతూ.. "నా కెరీర్ లో ఎంతో గర్వపడే సినిమా 'ఆంధ్ర కింగ్ తాలూకా'. నా మిగతా సినిమాలన్నీ ఒక ఫ్రేమ్ లో ఉంటే, డైరెక్టర్ మహేష్ ఈ సినిమాని చాలా పెద్దగా పెట్టాడు. అది కొంచం సాహసమే అనుకున్నా. నిజంగా నా గుండెల్లో ఆ ఫ్రేమ్ అలానే ఉంది. ఈ సినిమా ఇంత బ్యూటిఫుల్ గా రావడానికి చాలా మంది కష్టం ఉంది. రవి, నవీన్ చాలా ప్యాషనేట్ ప్రొడ్యూసర్స్. డిఓపి జార్జ్ అండ్ సిద్ధార్థ నూని ఫెంటాస్టిక్ విజువల్స్ ఇచ్చారు. ఎడిటర్ శ్రీకర్ ప్రసాద్ కథకు ఏమి అవసరమో అవే పెట్టారు. తెలుగు సినిమాకి ఒక కొత్త సౌండ్ తీసుకురావాలి రెండేళ్లుగా వెతికాను. ఫైనల్ గా వివేక్ అండ్ మార్విన్ దొరికారు. మాస్ సాంగ్, హీరో ఎంట్రీ సాంగ్, ఫన్ సాంగ్, మెలోడీ.. ఇలా కంప్లీట్ ఆల్బమ్ ఇచ్చారు. వాళ్లు ఇంకొన్నేళ్లు ఇండస్ట్రీలో ఉండబోతున్నారు. ఇది వారికి జస్ట్ బిగినింగ్ మాత్రమే" అని అన్నారు. "తెలుగు ఇండస్ట్రీకి చాలా రోజుల తర్వాత గ్లామర్ తో పాటు మంచి పర్ఫార్మ్ చేసే హీరోయిన్ భాగ్యశ్రీ వచ్చింది. ఇటీవల వచ్చిన సినిమాలో కూడా అతను అద్భుతమైన పర్ఫామెన్స్ ఇచ్చింది. ఏదైనా కొత్తగా చేయాలనుకున్నప్పుడు మహేష్ నా జీవితంలోకి వచ్చాడు. తనతో వర్క్ చేయడం మోస్ట్ బ్యూటిఫుల్ ఎక్స్పీరియన్స్. మహేష్ లాంటి హానెస్ట్ ఫిలిం మేకర్స్ తెలుగు సినిమాకి కావాలి. తను మరి ఎంతో గొప్ప స్థాయికి వెళ్లాలని కోరుకుంటున్నాను" "25 ఏళ్ల క్రితం చనిపోవాలనుకున్న ఓ వ్యక్తి, ఉపేంద్ర గారి సినిమా చూసి తన మనసు మార్చుకుని ధైర్యంగా నిలబడి ఒక కంపెనీ పెట్టి వందల మందికి ఉద్యోగాలు ఇచ్చాడు. అది ఒక సినిమాకి ఒక అభిమానానికి ఉన్న శక్తి. ఉపేంద్ర గారితో కలిసి పనిచేయడం ఒక గౌరవంగా భావిస్తున్నాను. మై డియర్ ఫ్యాన్.. జీవితంలో పైకి రావాలంటే పాషన్, పర్పస్ ఉండాలి. నా పర్పస్ మీరే. రెండు ఇక్కడ టన్నులు టన్నులు ఉంది. వస్తున్నాం.. లెగుస్తున్నాం.. మళ్ళీ కొడుతున్నాం. హెూంమంత్రి గారికి, పోలీస్ డిపార్ట్మెంట్ వారికి అభిమానులందరికీ ధన్యవాదాలు. ఆంధ్ర కింగ్ తాలూకా 27న రిలీజ్ అవుతుంది. అందరం థియేటర్స్ లో కలుద్దాం" అని రామ్ అన్నారు.

# రాజాసాబ్ ఎంట్రీ లెవల్ బ్యాంగర్..



రెబల్ స్టార్ ప్రభాస్ నటిస్తున్న 'ది రాజాసాబ్' సినిమా నుంచి 'రెబల్ సాబ్' పాట ప్రోమో విడుదలైంది. ప్రభాస్ స్టైలిష్ లుక్, స్వాగ్ ఆకట్టుకుంటున్నాయి. ఎస్. థమన్ సంగీతం అందించిన ఈ పాట ఫ్యాన్స్ ని ఆకట్టుకునేలా ఉంది. ఫుల్ సాంగ్ ఆదివారం సాయంత్రం 6.11 గంటలకు విడుదల కానుంది. రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'ది రాజాసాబ్'. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహన్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇది డార్లింగ్ కెరీర్ లో ఫస్ట్ రొమాంటిక్ హారర్ కామెడీ. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ అభిమానులను ఆకట్టుకుంది. ప్రమోషన్స్ లో భాగంగా 'రెబల్ సాబ్' అనే ఫస్ట్ సింగిల్ రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. తాజాగా సాంగ్ ప్రోమోని ఆవిష్కరించారు. "రాజా.. తేరా స్వాగ్ సూపర్.. రాజా.. తేరా స్టైల్ బంపర్.. రాజా.. తేరా ఎంట్రీ లెవల్ బ్యాంగర్ బ్యాంగర్ బ్యాంగర్.. పాన్ ఇండియా నంబర్ వన్" అంటూ సాగిన ఈ ప్రోమో ప్రభాస్ ఫ్యాన్స్ ని ఆకట్టుకునేలా ఉంది. ప్రభాస్ కలర్ ఫుల్ డ్రెస్సుల్లో తన స్టైలిష్ లుక్ తో ఆకట్టుకున్నారు. ఇందులో డార్లింగ్ స్వాగ్ చూపించారు కానీ, డ్యాన్స్ చూపించలేదు. కాకపోతే 'మిర్చి మిర్చి' సాంగ్ లో మాదిరిగా స్టెప్పులు వేసినట్లు ఓ షాట్ తో హింట్ ఇచ్చారు. 'డి రాజాసాబ్' సినిమాకి ఎస్. థమన్ సంగీతమే సమకూరుస్తున్నారు. ఇప్పుడు 'రెబల్ సాబ్' పాటకి ఎనర్జిటిక్ ట్యూన్ ని కంపోజ్ చేసినట్లు ప్రోమోని బట్టి అర్థమవుతోంది. కానీ ఇదేమీ ఫ్రెష్ ఫీలింగ్ కలిగించడం లేదనే కామెంట్స్ వస్తున్నాయి. గతంలో ఆయన ఇచ్చిన ట్యూన్స్ గుర్తుకు తెస్తుందని కూడా అంటున్నారు. ఫుల్ సాంగ్ వస్తే, థమన్ దరువు మీద ఓ క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. ఆదివారం (నవంబర్ 23) సాయంత్రం గం. 6.11 నిమిషాలకు పూర్తి లిరికల్ వీడియోని రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.

Owned by Katikala Vara Prasad,Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Banka Indira . at D.no. 465 Le out no2. Dodleru Road. Ysr jaganna colony. Krosuru.Guntur AP. 522410. Editor. Katikala Vara Prasad.RNI APTEL/2015/62250. Ph:9849707349 email:kvp6858@gmail.com